
క్రైస్తవ మాసపత్రిక
క్రై పా వా క్యము
www.preachers training school.org
జూన్
2022

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. దేవత్వము అనగా ... - కె.జి. కుమార్

2. ధర్మశాస్త్రం కొట్టివేయబడిందా? నెరవేర్చబడిందా? - జి. సుదర్శనం

3. నీవు నిజమైన క్రైస్తవుడవా అని తెలుసుకొనుట ఎట్లు? - డి. శ్రీధరరావు

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 104 - కె. సంధ్యారాణి

5. ప్రసంగ వ్యాసము - కె.జి. కుమార్



## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication<br>& Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 6309686167

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.com

# క్రీస్తువాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 25 జూన్ 2022 సంచిక 6


## దేవత్వము అనగా ...

దేవుని గూర్చి తెలుసుకొను శక్తి మానవులకు కలదా? దేవుడు ఎల్లప్పుడు ప్రార్థించబడువాడు. "దేవత్వమనే" పదము లేక దాని సంపూర్ణతతో ఎంత చేర్చబడి యున్నదో మానవ జ్ఞానమునకు అతీతము. యోబును తన స్నేహితుడగు జోఫర్ ఈలాగు సవాలు చేసాడు. దేవుని గూఢాంశములను నీవు తెలుసుకొనగలవా? సర్వశక్తిమంతుడగు దేవుని గూర్చి నీకు పరిపూర్ణ జ్ఞానము కలుగునా? యోబు 11:7. 1 తిమో. 3:16లో పౌలు ఇలా అన్నారు. "దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదై యున్నది." పౌలుగారు తన జీవితకాలములో దేవుని గూర్చిన సంపూర్ణతను ఎప్పుడు గ్రహించగలననే యోచనను ఆయన విడిచిపెట్టెను. అయితే దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంత గంభీరము ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు ఆయన మార్గములెంతో అగమ్యములని బదులు పలికెను (రోమా 11:33). కాబట్టి మానవుడు దేవుని గూర్చిన పరిపూర్ణ జ్ఞానము గలవాడు కాడుగాని దేవుడే తన ఆత్మద్వారా మానవుని రక్షణను గూర్చిన జ్ఞానమును దయచేయుచున్నాడు.

తండ్రి, ఆయనను గూర్చి మనము యెరగాలని కోరుచున్నాడు. అప్పుడు పరలోకము మనకు లభించును. బైబిలులో దేవుని వాక్యమును మనము చూడగలము. "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును యెరుగుటయే నిత్యజీవము" (యోహా. 17:3). మనము ఇవ్వలేనిదానిని మన దేవుడు కోరటం

లేదు. ఎందుకనగా ఆయన ఆజ్ఞలు భారమైనవి కావని అపొ॥ యోహాను 1 యోహా. 5:3లో తెలియజేయుచున్నాడు. అయితే ఏ ఒక్కరు నశించుట దేవునికిష్టము లేదు. అపొ.కా. 17:30, యెష. 35:8, రోమా 3:23.

'ఎలోహిమ్' అను పదము, థియోస్ అను గ్రీకు పదమునకు అర్థమేమనగా "ప్రార్థింపబడువాడు'' అనే దానిని మనకు తెలియజేయుచున్నది. ఈ ఎలోహిమ్ అను పదము హెబ్రీ పదములో అలాంటి తలంపే ఉన్నది. ఇంకా మనము చూచినట్లైన "భయపడవలసినవాడు" లేక "పూజింపదగినవాడు" అని అర్థమిస్తుంది. ఈ విధముగా ఎలోహిమ్ అంటే ఆరాధింపబడువాడు అనే భావము వచ్చినది. ఈ పదమును వ్యాకరణ ప్రకారము చూచినప్పుడు బహువచనమై ఉన్నది. అక్షరార్థముగా మనము చూడవలెనన్న (నిర్గ. 20:3)లో ఉన్నట్లుగా "దేవుళ్లు" అని అక్షరార్థముగా తర్జుమా చేయబడుతుంది అనగా "నేను తప్ప వేరొక దేవుడు (దేవుళ్లు) నీకు ఉండకూడదు."

ఆది. 1:1లో: ఖచ్చితముగా అదే రూపము కనబడుతుంది. "ఆదియందు దేవుడు (ఎలోహిమ్) భూమ్యాకాశములను సృజించెను. ఇది బహువచన రూపాన్ని కలిగియుంది. బైబిలు బహుదేవతావాదాన్ని బోధిస్తుందని తప్పు పట్టారు. ఆ ప్రకారమే "ఆదియందు దేవుళ్లు భూమ్యాకాశములను సృజించెనని" ఆది. 1:1ని తర్జుమా చేసారు. ఒకే సత్యదేవుడు ఉన్నాడని బైబిలులోని మిగిలిన లేఖన భాగాలు గట్టిగా చూపుతున్నందున (ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా. (ద్వితీ. 6:4), ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయనద్వారా సమస్తమునుకలిగెను; మనము ఆయన ద్వారా కలిగిన వారము.(1 కొరి. 8:6), ఏ పండితుడును ఆది. 1:1ని "దేవుళ్లు" అని తర్జుమా చేయలేదు. ఆది. 1:1 ఎక్కువమంది దేవుళ్లు అనే సిద్ధాంతాన్ని బోధించినప్పుడు, ఎలోహిమ్ అనే బహువచన పదము ఎందుకు? సంఖ్యకు సంబంధించిన బహువచనముతోపాటు, ఠీవితో కూడిన బహువచనము, గౌరవపదమైన బహువచనము పురాతన కాలమువారు వాడునట్లు పురాతన వాస్తు శాస్త్రము సూచించినది. ఆది. 42:30లో కూడా గౌరవపదమైన

బహువచనము వాడబడినది. అక్కడ "ఆ మనుష్యుడు, ఆ దేశముయొక్క ప్రభువులు, మాతో కఠినముగా మాట్లాడెను" అని యోసేపుయొక్క సహోదరులు అక్షరార్థముగా మాట్లాడినారు. అయితే, తర్జుమాదారులు ఆ బహువచనాన్ని ఏకవచనానికి మార్చి ఆ దేశపు ప్రభువని తర్జుమా చేసారు.

దేవునికి (eloah) ఎలాహ్ అనే ఏకవచన పదము లేఖనాల్లో అరుదుగా వినియోగించబడింది. అయితే బహువచన రూపము మాత్రము 2,570సార్లు కనబడుచున్నది. తర్జుమాదారులు ఏకరీతిగా అన్నిచోట్ల ఆది. 1:1వలె తర్జుమా చేసి ఆంగ్లములో మాత్రము "God" అనే పదములోని మొదటిదానికి పెద్ద అక్షరము ఉపయోగించిరి. ఏ దేవుడైన లేక అనేకమంది దేవుళ్ళ సృష్టికర్తలై ఉంటారని ఏ బైబిలు విద్యార్థియు ఆలోచింపడు.

ముగ్గురై యున్న ఎలోహీమ్ అనే బహువచనానికి మరొక ప్రాముఖ్యత ఉండవచ్చు. బైబిల్ దేవత్వము ఒక యూనిట్ అయ్యున్నా (ehad అని ద్వితీ. 6:4లోను: heis అని 1 కొరి. 8:6లోను), ఆయన ముగ్గురైయున్న - త్రిమూర్తియై ఉన్నాడు. ఆది. 1:26లో, "మనము మన స్వరూపమందు నరులను చేయుదము" అని దేవుడన్నాడు. దేవుని ఆత్మ సృష్టి కార్యములో భాగమైయున్నట్టు బైబిలు రెండో వచనం అంటుంది. తక్కిన వచనాలనుబట్టి (యోహా. 1:3, కొల. 1:16) సృష్టిలో క్రీస్తుకు భాగముంది. గనుక దేవత్వమనేది స్పష్టంగా ముగ్గురుతో కూడిన వ్యక్తియై ఉన్నాడు. ముగ్గురు ఎలా ఒక్కడై, ఒక్కడు ముగ్గురై యున్నాడనేది బయలుపరచబడని విషయం "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలుపరచబడినవి యెల్లప్పుడు మనవియు మన సంతతి వారివియునగునని చెప్పుదురు" (ద్వితీ. 29:29), కాని బైబిలు వాస్తవం మాత్రం నిర్వివాదమైనది.

తండ్రియైన దేవుడు సమాధానమను బంధమందు సహోదరుల ఐక్యత కంటెను ఎక్కువ ప్రశస్తమైనవి లోబడని విశ్వాసపు అంశాలు, "ఆత్మయు ఒక్కడే ... ప్రభువు ఒక్కడే ... (మరియు) అందరికి తండ్రియైన దేవుడొక్కడే" అనేవి (ఎఫె. 4:4-6). యేసు తాను తండ్రినని చెప్పుకోలేదు. (యెష. 9:6లోని "నిత్యుడగు తండ్రి" అనేది "నిత్యత్వానికి తండ్రి" అని తర్జుమా చేస్తే ఆయన కాలంలేనితనాన్ని అది సూచిస్తుంది)

యేసుయొక్క గ్రహింపులో, "తండ్రియనే" (Being) బీయింగ్ తనకు వేరుగా ఉన్నాడు. (యేసు) ఆయనమీద ఆనుకున్నాడు, ఆయనకు ప్రార్థన చేశాడు. యేసుయొక్క విన్నపం, "తండ్రీ" అని (17:1లో ఉన్నట్టు) ప్రారంభమయ్యింది. మరియు ఆయన ప్రసంగాల్లో శ్రోతలకు "మా తండ్రి" మరియు " మా పరలోకపు తండ్రి" అని తెలిపాడు (మత్త. 5:45,48). విశ్వంయొక్క దేవుని "మా తండ్రీ" అని సంబోధించుడని తన శిష్యులకు తెలిపారు (మత్త. 6:9). బేతనీ సమాధుల దొడ్డివద్ద, యేసు కన్నులెత్తి, "తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును ... " (యోహా. 11:41,42).

సిలువయొక్క వేదనకు యేసు సమీపిస్తూ ఉండగా, ఆయన యిలా అన్నాడు: "ఇప్పుడు నా ప్రాణము కలవరపడుచున్నది, నే నేమందును? తండ్రీ, యీ గడియ తటస్థింపకుండ నన్ను తప్పించుము, అయినను ఇందుకోసరమే నేను ఈ గడియకు వచ్చితిని. తండ్రీ, నీ నామము మహిమపరచితినని చెప్పెను" (యోహా. 12:27,28ఎ). దేవత్వమంతా యేసు క్రీస్తేనన్న తప్పుడు భావన, యేసు ప్రార్థనకు జవాబు యిచ్చే శబ్ధంచేత తప్పుగా రుజువు చేయబడింది. ఆ శబ్ధం పరలోకం నుండి యిలా వచ్చింది. "నేను దానిని మహిమపరచితిని, మరల మహిమపరతును ..." (యోహా. 12:28బి). "కాబట్టి అక్కడ నిలుచుండి వినిన జనసమూహాము-ఉరిమెను అనిరి. మరికొందరు దేవదూత ఒకడు ఆయనతో మాటలాడెననిరి." దేవత్వంలోని యిద్దరు సభ్యుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ఆ సంఘటన వివరిస్తుంది.

తండ్రికి అబ్బా అనే అరామి పదంలో అసాధారణమైన సన్నిహిత్వం మరియు పరిచయపు ఫీలింగ్‌ను కనుగొనడానికి కొందరు ప్రయత్నించారు. "అబ్బా" అని అరామిలో అన్నా, pater అని గ్రీకులో అన్నా ఫాదర్ అని ఆంగ్లంలో అన్నా సరిగ్గా ఒకే అర్థం. గొల్గొతా ప్రార్థనలో యేసు అరామి, గ్రీకు అనే రెండు భాషల్లోని పద రూపాలను ఉపయోగించాడు (మార్కు 14:36). తనకు వేరుగానున్న (Being) సజీవునకు, మరణము, జీవము అనేవాటిపై అధికారమున్నట్టు యేసు గుర్తించినవానికి ఆయన ప్రార్థించాడు. "తండ్రి"యని ఎవనిని ఆయన పిలిచాడో ఆయనకు పాపములు క్షమించు అధికారమున్నట్టును క్రీస్తు గుర్తించాడు. తన్ను చంపువారి కొరకు సిలువపైనుండి యేసు ప్రార్థించుతూ, "తండ్రీ వీరేమి చేయుచున్నారో

వీరెరుగరు గనుక వీరిని క్షమించమని" పలికాడు (లూకా 23:34). స్పష్టంగా "తండ్రియైన దేవుడు" అని పిలువబడే సర్వోన్నతమైన Being సజీవుడు ఉన్నాడు. ఆయన "కుమారుడైన దేవునికిని," "పరిశుద్ధాత్మ దేవునికిని" వ్యత్యాసంగా ఉన్నాడు. (సేకరణ: ట్రూత్‌ఫర్ టుడే).

క్రీస్తు సంఘ సహోదరులకు ఒక గమనిక: మీ మీ స్థానిక సంఘములను పిలుచు విధానము గమనించగలరు- ఉదహరణకు తూరంగి క్రీస్తు సంఘము అని పిలువరాదు గాని క్రీస్తు సంఘము-తూరంగి అని పిలుచుట యుక్తమని నా ఆలోచన యున్నది ఎందుకనగా, సంఘము క్రీస్తుది గాని తూరంగిది కాదు ఒకవేళ మనము తూరంగి క్రీస్తు సంఘమని పిలిచినచో అది మతశాఖ అగును. ఎందుకనగా సంఘమను స్త్రీకి శిరస్సు క్రీస్తు ఇదే అపొ॥ పౌలు ఆలోచన.

క్రీస్తు సంఘములలో నేడు యౌవ్వనుల మధ్య కలుగుచున్న అనేకమైన చర్చలు అవి, పరిశుద్ధాత్మవలన కలుగలేదని గ్రహించగలరు. అయితే అన్నిటికి కుదిటిపాటు కాలము వచ్చువరకు క్రీస్తు సంఘములు ఈ తప్పుడు బోధలను భరించి అవి అట్లు వున్నవో లేదో దేవుని వాక్యమును పరిశోధించి సత్యసంధులు కాగలరు.

పురాతన కాలము నుండి సంఘములు అనేక దుర్భోధలను ఎదుర్కొనుచునే యున్నది. వ్యభిచారులు, త్రాగుబోతులు, మోసగాళ్ళు, అబద్ధికులు, అసూయపరులును ఎదుర్కొనుచున్నది. నేడును ఎదుర్కొనుచున్నది గాని క్రీస్తు శరీరము పరిశుద్ధమైనది కానియెడల అది మహిమపర్చబడి లేపబడి యుండేది కాదు, ఈ సమయమున ఈ వాక్యమును గుర్తు తెచ్చుకొందుము. ప్రక. 22:11-13.

ప్రభువైన క్రీస్తు, పౌలును తమ శరీరములను శిక్షించుకొని పాపులకు అప్పగించిరి, ఎవరికొరకు అనగా దేవుని వాక్యము నుండి జన్మించు నీతిమంతుల నిమిత్తమే గదా, వారు చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు సంతోషించి ఆనందించుడి. పరలోకమందు నీ ఫలము అధికమగును (మత్త. 5:12). జ్ఞానము భక్తిని కలిగించుట మంచిది గాని వెఱ్ఱితనమును కలిగించరాదు.

* * *

BOOK-REVIEW జి. సుదర్శనం, చెన్నై Cell: 09283136662

# ధర్మశాస్త్రం కొట్టివేయబడిందా? నెరవేర్చబడిందా?

1. ధర్మశాస్త్రము కొట్టివేయుట-నెరవేర్చుట అంటే ఏమి?
2. ఆకాశము - భూమి గతించుట అంటే ఏమి?
3. క్రొత్త ఆకాశము - క్రొత్త భూమి అంటే ఏమి?

దేవుని గ్రంథమును చదువుచున్న పాఠకులు వారు నమ్ముచున్నట్టియు, తెలిసినట్టివియు సత్యము ఏమనగా - క్రీస్తుప్రభువు తన స్వరక్తముచేత క్రొత్త నిబంధనను చేసెను అనునదియే.

> ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టుకొని-ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తమువలననైన క్రొత్తనిబంధన (లూకా 22:20).

మరియు అంతకు ముందున్న "పాతనిబంధన" (ధర్మశాస్త్రము) ఏమైనదని అడిగినచో కొద్దిమందికి మాత్రమే సరియైన జవాబు చెప్పుతారు, అనేకమందికి పాతనిబంధన నివారణ చేయబడినదనే సంగతే తెలియకయున్నది. హెబ్రీ గ్రంథకర్తయొక్క సందేశము చూడుము.

> ఆ ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణసిద్ధి కలుగజేయలేదు గనుక ముందియ్యబడిన ఆజ్ఞ బలహీనమైనందునను నిష్ప్రయోజనమైనందునను అది నివారణ చేయబడియున్నది; అంతకంటె శ్రేష్ఠమైన నిరీక్షణ దానివెంట ప్రవేశపెట్టబడెను. దీనిద్వారా దేవునియొద్దకు మనము చేరుచున్నాము (హెబ్రీ 7:18-19).

కావున మనము ఇప్పుడు క్రొత్తనిబంధన క్రింద యున్నామని నమ్మినట్లయితే, పాతనిబంధనయైన ధర్మశాస్త్రమును గూర్చిన సందేశమును అపొస్తలుడైన పౌలు తన పత్రికలో ఈలాగున వ్రాయుచున్నాడు.

> మరియు అపరాధములవలనను, శరీరమందు సున్నతి పొందక యుండటవలనను, మీరు మృతులైయుండగా, దేవుడు వ్రాత రూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకుకొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తివేసి మన అపరాధముల నన్నిటిని క్షమించి, ఆయనతోకూడ మిమ్మును జీవింపచేసెను (కొల. 2:13-15).

పాతనిబంధనయైన ధర్మశాస్త్రము గతించిపోయినదని మనము నమ్మినట్లైతే భూమి-ఆకాశము గతించిపోయినదని మనము నమ్మవలసియున్నది; ఎందుకనగా ప్రభువైన యేసుక్రీస్తు మాటలలోనే ఈ సంగతిని గ్రహించుదాము.

ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించి పోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను (మత్త. 5:17-18).

ప్రభువు మాటనుబట్టి ఆకాశము-భూమి గతించిపోతేనే ధర్మశాస్త్రము కొట్టివేయబడునని గ్రాహ్యమగుచున్నది. అయితే ఇచ్చట ఒక తర్కవాదమున్నది. మనము నివసించుచున్న భూమియు, చూచుచున్న ఆకాశము ఇప్పటికిని ఆలాగుననే నిలిచియున్నవి గనుక ధర్మశాస్త్రము కొట్టివేయలేదని కొందరి తర్కవాదము. ప్రభువు చెప్పిన ఆకాశము భూమి అనువాటిని భౌతికముగా ఆలోచించినట్లయితే వారి వాదన సరియైనదే. ప్రభువు ఈ మాటలు పలికినపుడు; "పాతనిబంధన" (ధర్మశాస్త్రము) ఉనికి (అమలు)లో యున్నది. ప్రభువు పుట్టినది, పెరిగినది, ఆచరించినది కూడా ధర్మశాస్త్రమునే. ప్రభువు సిలువ మరణమునొంది తన రక్తమును కార్చి దానితో క్రొత్తనిబంధన చేసెను. అందువలన ఆయన మాటలు ఏ మాత్రమును గతించవు. అయితే గతించిపోవునవి ఆకాశము-భూమి మాత్రమే. ప్రభువు మాటలలోనే గ్రంథాన్ని చూద్దాం.

ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు (మత్త. 24:35).

దీనినిబట్టి ఆకాశము-భూమి అనే మాటలు పాతనిబంధనయైన ధర్మశాస్త్రము-క్రీస్తుప్రభువు రక్తమువలన చేయబడిన క్రొత్తనిబంధనకు పోలికగా ఉపయోగించబడిన పదప్రయోగమే కాని అక్షరార్థము కాదని గ్రహీతలు గ్రహించవలెను.

## ఆకాశము-భూమియొక్క వర్ణన

ఆకాశము-భూమి అనే మాటలకు ప్రవక్తలు ఈలాగున ఉపయోగించారు? అవి అక్షరార్థమా? అలంకారమా? అను సంగతి తెలుసుకొనవలసినవారమై యున్నాము. ప్రవక్తయైన యెషయా భూమి-ఆకాశములు గతించిపోవుటను గూర్చి అలంకార పదప్రయోగమును ఈలాగున తెలుపుచుండెను. (సశేషం)

ఓ. శ్రీధరరావు, PT School
9154927278

**పరిచయము:-** ప్రభువునందు ప్రియమైన సహోదరులకు క్రీస్తుయేసు నామమున అందరికి వందనములు. ప్రభువుయొక్క మహాకృపనుబట్టి అందరు బాగున్నారని నమ్ముచున్నాము. ముఖ్యముగా మన పాఠ్యాంశము ఏమనగా నేడు చాలామందిలో ఉన్న సందేహము ఏమిటంటే నేను నిజమైన క్రైస్తవుడనా, నేను చనిపోతే పరలోకం వెళ్లతానా లేదా మన చుట్టుప్రక్కల ఉన్నవారు నిజమైన క్రైస్తవులు కాదు వారు పరలోకమునకు వెళ్లరు అనే విషయాలు పదేపదే నమ్ముచు, చెప్పుచు ఉంటారు కనుక ఇలాంటి విషయాలను కొలబద్దగా మనకు ఉన్న ప్రామాణిక పరిశుద్ధ గ్రంథంలోని అంశముల ద్వారా మనకు మనమే సరిపోల్చుకోవచ్చు, సరిచేసుకోవచ్చు, సరిదిద్దు కోవచ్చు కాబట్టి ఈ క్రింది విషయాలను మనము జాగ్రత్తగా పరిశీలించుదుము.

**1) వాక్యానుసారమైన బాప్తిస్మము పొందినవాడై యుండాలి:-** మత్త. 28:19-20, మార్కు 16:15-16, అపో.కా. 2:38 ప్రకారము నీవు క్రొత్త నిబంధన ప్రకారము ప్రభువైన యేసుక్రీస్తుచే ఆజ్ఞాపించబడిన బాప్తిస్మము పొందినవాడవై యుండాలి. చిలకరింపు, కుమ్మరింపు, జెండాక్రింద మొదలగు బాప్తిస్మములు కాదు. పాపక్షమాపణ కొరకు తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మ నామములోనికి పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందినవాడవై యుండి క్రీస్తుయేసు స్థాపించిన శరీరమను ఆయన సంఘమునందు చేర్చబడాలి. అప్పటినుండి క్రైస్తవ జీవితము ప్రారంభము అగుచున్నది.

**2) వాక్యానుసారమైన సంఘమునందు ఉండాలి:-** మత్త. 16:18, అపో.కా. 20:28, కొల. 1:13 ప్రకారము క్రీస్తుప్రభువుచే స్థాపించబడిన క్రీస్తు సంఘమునకు నీవు చెందినవాడై యుండాలి. మనుష్యులు స్థాపించిన సంఘము, వ్యవస్థనందు సభ్యులై కాదు కాని దేవుడు స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘమునందు నీవు చేర్చబడాలి (అపో.కా. 2:47). ఎందుకనగా ఈ లోకంలో అనేకమైన మతశాఖలు, మనుష్యులు స్థాపించిన సంస్థలు, వ్యవస్థలు అనేకమైనవి ఉన్నాయి కాబట్టి నీవు క్రీస్తు సంఘమునకు చెందినవాడవైతే నీవు క్రీస్తువాడవుగా ఉందువు (రోమా 8:1).

**3) వాక్యానుసారమైన ఆరాధన జరిగించాలి:-** క్రొత్త నిబంధన ప్రకారము పాటలు, ప్రార్థన, వాక్యము బోధించుట, ప్రభురాత్రి భోజనము, కానుకలు మొదలగు 5 అంశములు ఉండాలి. ఇది క్రీస్తుప్రభువుచే క్రొత్త నిబంధనయందు ఆజ్ఞాపించబడిన ఆరాధన క్రమము (అపొ.కా. 2:42). ఇది కాకుండా వీటిలో ఏ ఒక్క విషయమును జరిపింపకపోయిన అది వాక్యానుసారమైన ఆరాధన కాదు. చాలామంది ప్రభురాత్రి భోజనమును నెలకొకసారి, సంవత్సరమునకు ఒకసారి ఆచరించుదురు. కాని వాక్యానుసారముగా (అపొ.కా. 20:7) ప్రతి ఆదివారము ఆచరించువారు వాక్యానుసారమైన ఆరాధన జరిపించువారై యున్నారు. ఎవరైతే వాక్యానుసారమైన ఆరాధన జరిగించుచున్నారో వారు నిజమైన క్రైస్తవులు.

**4) దేవునికి ఇచ్చుట:-** ప్రతి క్రైస్తవుని జీవితంలో దేవునికి కానుకలు ఇచ్చుట ఒక భాగమై యున్నది. ఎందుకనగా అభివృద్ధి పొందినకొలది కానుకలు ఇవ్వాలి (2 కొరి. 9:6-9). పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యత (అపొ.కా. 20:35) అని వాక్యము చెప్పుచున్నది. మనలోని ప్రతివారు దేవునికి కానుకలు ఇవ్వవలసినవారై యున్నారు. కనుక అభివృద్ధి పొందినకొలది ఇచ్చినవారు దేవునికి నమ్మకమైన క్రైస్తవులు అని చెప్పవచ్చును. అట్టివారు దేవుని ఆశీర్వాదములు పొందుదురు.

**5) ఆత్మీయ ఫలములు ఫలించుట ద్వారా తెలుసుకొనుట:-** శారీరకముగా అనేక బలహీనతలు మనలను ఆవరించి యుండవచ్చు అయినను ఒక మంచి క్రైస్తవుడుగా దేవుని యెదుట కనుబర్చుకొనుటకు శారీరక కార్యములను విసర్జించి (గల. 5:19-21) ఆత్మీయ ఫలములు ఫలించాలి (గల. 5:22). వీటిని అలవర్చుకోవాలి తద్వారా ఒక మంచి క్రైస్తవునిగా పెరగగలము. మనము ప్రభువు కొరకు మంచి ఆత్మీయ ఫలములు ఫలించువారమై యుండాలి. తద్వారా నీవు మంచి క్రైస్తవుడవు, కావా అని నీకు నీవు పరీక్షించుకోగలవు.

**6) ప్రార్థన జీవితము కలిగియుండుట:-** మన క్రైస్తవ జీవితంలో ప్రార్థన అనేది ఎంతో ప్రాముఖ్యమైనది. యెడతెగక ప్రార్థించాలి ప్రతి దినము ప్రార్థించాలి (1 థెస్స. 5:15, లూకా 18:1). క్రమముగా, వ్యక్తిగతముగా ప్రార్థన చేయాలి. అలా చేయుట ద్వారా మనము ఎంతో ఆత్మీయముగా ఎదగగలము. కనుక ఒక మంచి క్రైస్తవునిగా జీవించుటకు, శోధనలు జయించుటకు, ఆత్మీయముగా ఎదుగుటకు,

ఆశీర్వాదాలు, దేవుని దీవెనలు పొందడానికి ప్రార్థన ఎంతో ఉపయోగపడుతుంది. ఇలా నీవు చేయుచున్నట్లయితే నీవు మంచి క్రైస్తవునిగా ఉన్నావని గుర్తించుకోవచ్చును.

**7) నీవు తెలుసుకొనుటకు మరికొన్ని ప్రాముఖ్యమైన సంగతులు:-** ప్రతి దినము బైబిలు చదువుట ద్వారా, విశ్వాసమును కాపాడుకోవాలి (2 తిమో. 4:7). దుష్టత్వమునకు దూరముగా ఉండాలి. నీతి కలిగి, పరిశుద్ధత కలిగియుండుటకు ప్రయత్నించాలి (హెబ్రీ 12:14, 1 తిమో. 6:11). ప్రభువు మనకు ఆజ్ఞాపించినట్లు సువార్తను ప్రకటించాలి (మత్త. 28:19-20, మార్కు 16:15-16). ప్రభువు రాకడవరకు నమ్మకముగా జీవించి ఆయన రాకడలో ఎత్తబడులాగున ప్రభువు ఆజ్ఞలు పాటించుటలో క్రమము తప్పిపోకూడదు.

ఇలాగున పైన చెప్పబడిన విధంగా నీవు ప్రవర్తించగలిగినట్లయితే నీవు నిజమైన, నమ్మకమైన క్రైస్తవుడని ఋజువుపర్చుకొనగలవు. వీటిలో ఏది లేకపోయిన, చేయకపోయిన మన క్రైస్తవ జీవితము నామమాత్రముగా ఉండును. దేవుని దృష్టిలో స్థిరమైనదిగా, యధార్థమైనదిగా ఉండదు. కనుక ఈ పాఠమును చదువుచున్న ప్రతివారు తమకు తాము పరీక్షించుకొని దేవునికి అనుకూలమైన మంచి క్రైస్తవునిగా జీవించాలని కోరుచున్నాము. అలాంటి కృపాభాగ్యము దేవుడు వ ఎనకు దయచేయును గాక. ప్రభువునందు అందరికి మా వందనములు.


**ప్రకటన**

పి.టి.స్కూలునందు పురుషులకు, స్త్రీలకు

**2022 ఆగష్టు 1న**

అడ్మిషన్స్ జరుపబడును.

ఆసక్తి గలవారు వెంటనే సంప్రదించండి. ముందుగా సీటు రిజర్వు చేసుకోగలరు.

మా చిరునామా పి.టి. స్కూలు, తూరంగి, కాకినాడ-533016, తూ.గో.జిల్లా

ఫోన్స్: 0884-2342125, 9849031095

ఒరిజినల్ టి.సి.గాని మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను

# ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-104

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు తెలియజేయు చున్నాను.

ఈ నెల మనం నేర్చుకోబోయే అంశం నమ్మకం. ఇది చాలామందిలో లేదు కనుకనే అనేక అనర్థాలకు దారితీస్తుంది. ఒక క్రైస్తవ స్త్రీగా నీవు, నేను మనందరము నమ్మకత్వమును సంపాదించుకోవాలి. అనగా మాటలోను, మనం చేసే ప్రతి పనిలోను మన క్యారెక్టరులోను నమ్మకత్వముగా వుండాలి.

ఒక వ్యక్తిపై నమ్మకము అనేటువంటిది ఎలాగున వస్తుంది అనగా కొంచెములో అనగా చిన్న చిన్న విషయములలో నమ్మకముగా వున్నప్పుడు వారికి పెద్ద బాధ్యతలను అప్పగిస్తారు.

అతని యజమానుడు - భళా, నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి, నిన్ను అనేకమైన వాటిమీద నియమించెదను, నీ యజమానుని సంతోషములో పాలుపొందుమని అతనితో చెప్పెను (మత్త. 25:21).

ఇచ్చట మనందరికి తెలిసిన విషయమే 5 తలాంతులను యజమానుడు దాసునికి ఇచ్చి వెలితే వాటిని 10 తలాంతులుగా చేసి తనకిచ్చిన పనిని చాలా నమ్మకముగా చేసి చూపించిన దాసునితో యజమానుడు అంటున్న మాటలవి.

మొదట మనం చిన్న విషయములోనే నమ్మకత్వమును సంపాదించుకోవాలి. అప్పుడే పెద్ద విషయములలో కూడా నమ్మకముగా ఉండగలము. ఈ నమ్మకత్వము సాధారణముగా చిన్నవయస్సునుండే రావాలి అంతే కానీ పెద్దవాళ్లమైన తరువాత రమ్మంటే రాదు.

నా చిన్నతనములో మా తల్లిదండ్రులు కొంత చిల్లర డబ్బులు మాకు కనబడేలాగునే వుంచేవారు. అయితే నేను కానీ మా తమ్ముడు కానీ అస్సలు ఆ డబ్బులు ముట్టుకొనేవారమే కాదు ఎన్ని నెలలైనా ఆ డబ్బులు అలాగునే వుండేవి.

ఇప్పటికి మేము అలాగునే వున్నాము మా తమ్ముడికి వివాహమైనా ఇప్పటికి వాడికి ఏదైనా డబ్బులు అవసరమైతే మా అమ్మ ఇవ్వవలసిందే గాని వాడంతట వాడు

తీసుకోడు. డబ్బులు అక్కడ వున్నాయి నువ్వు తీసుకో అన్నా తీసుకోడు మా అమ్మగారు తనచేతులతో ఇవ్వవలసిందే. అలాగునే నేను నా భర్త దేనికైనా డబ్బులు ఇచ్చి వీటిని నీ దగ్గరవుంచు అంటే మళ్లీ ఆయన అడిగేంత వరకు ఆ డబ్బులు అలాగునే వుంటాయి అవి నెలలైనా, సంవత్సరములైనా.

ప్రియసోదరీ ఎలాగున మనం నేర్చుకుంటాము అంటే మన తల్లిదండ్రులయొద్దనే, మరియు మనం పెరిగే వాతావరణముబట్టే ఇలాంటి లక్షణములు మనకు అబ్బును.

ఇందునిమిత్తము ప్రభువునందు నాకు ప్రియుడును నమ్మకమైన నా కుమారుడునగు తిమోతిని మీయొద్దకు పంపియున్నాను. అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధము, అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును, మీకు జ్ఞాపకము చేయును (1 కొరి. 4:17).

ప్రియులారా తిమోతిని గూర్చి పౌలుగారు అంటున్న సాక్ష్యము చూడుడి. ప్రభువునందు నాకు ప్రియుడును, నమ్మకమైన నా కుమారుడును ఈ మాట కన్న తండ్రే కుమారుడిని గూర్చి అనలేకపోవుచున్నారు ఈ దినములలో కారణము ఒకరికి మధ్య ఒకరికి నమ్మకత్వము లోపించినది.

భార్యాభర్తలకు మధ్య లేదా తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య నమ్మకము వుండుట లేదు. కారణం నీ భర్త ఎప్పుడైతే నీమీద నమ్మిక యుంచుతాడో నీవు ధన్యురాలవు సామెతలు 31 అధ్యాయములో చెప్పినట్లు. ఎందుకనగా నీకు నీ భర్త ఒక 1000 రూపాయలు ఇచ్చి ఒక వారం తరువాతనో లేక నెల తరువాతనో నేను వాటిని మరల నీ యొద్ద నుంచి తీసుకొంటాను అని చెప్పినప్పుడు ఆ నమ్మకత్వమును నీవు కాపాడుకోవాలి. నీ కెన్ని ఆర్థికపరమైన సమస్యలు వచ్చినప్పటికిని ఆ డబ్బును నీవు ముట్టకొనకుండా ఎప్పుడైతే నీవు నీ భర్తకు లెక్కఅప్పగిస్తావో అప్పుడు నీ భర్త నీ యెడల నమ్మకము కలిగియుంటాడు. అలాగునే భర్త కూడా నేను సంపాదిస్తున్నాను కాబట్టి నా యిష్టము వచ్చినట్లుగా నేను ఖర్చుపెట్టుకొంటాను అనుటకు వీలులేదు. అప్పుడు ఒకరిపట్ల ఒకరికి నమ్మకము వుండదు.

అలాగుననే నీ పిల్లలపట్ల నీవు నమ్మకస్తురాలుగా వుంటున్నావా? అలాగున లేనప్పుడు వారు నీవు చెప్పే ఏ మాట నమ్మరు. ఈ దినములలో ప్రియ సోదరీ నయవంచకులు ఎక్కువైపోయారు. మన యెదుట ఎంతో సాధువుగా, నెమ్మదిగా,

అమాయకంగా కనబడతారు. అనగా వీరిని చూస్తే నోట్లోవేలుపెట్టినా కొరకలేడు అంటారు కానీ వేలుపెట్టి చూడండి చెయ్యే కొరికేస్తారు ఇటువంటివారు.

లోకంలో ఒక నానుడి వుండి మనం ఎవరినైతే ఎక్కువగా నమ్ముతామో వారే మనకు నమ్మకద్రోహం చేస్తారని కొన్ని సందర్భములలో అది నిజమే అని అనిపిస్తుంది.

మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును; మిక్కిలి కొంచెములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండును (లూకా 16:10).

ప్రియులారా దేవుడు కూడా మనల్ని పరిశీలించేది అదే దేవుడు మనకిచ్చిన పనిలో చిన్నపనైనను దానిని మనం నమ్మకముగా చేయగలిగినప్పుడు పెద్ద బాధ్యతను ఇస్తాడు లేదంటే ఆ పనినుంచే మనల్ని తొలగిస్తాడు. కారణం మనుష్యులుగా మనమే తోటి మనిషి న్యాయముగా మనపట్ల లేనప్పుడు మనము సహించుకోలేకపోతే మరి దేవుడెలాగు సహిస్తాడు, ఆయన పనిలో ఎలాగున వాడుకుంటాడు.

కనుక ప్రియసోదరీ మనం ఈ భూమిమీద ఎప్పుడైతే నమ్మకత్వమును సంపాదించుకొంటామో అప్పుడు దేవునియెదుటను నమ్మకస్తులుగా వుండగలము పరలోకమును మనం సంపాదించుకొనగలము.

మీరు పరులసొమ్ము విషయములో నమ్మకముగా ఉండనియెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును? (లూకా 16:12).

* * *


**ఉచిత బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు**

**మరియు పరిశుద్ధాత్మని కోర్సు**

తెలుగు మరియు ఇంగ్లీషులో చేయదలచినవారు

పోస్ట్‌కార్డ్‌ద్వారాగాని, S.M.S.ద్వారాగాని

మీ చిరునామా పంపించిన యెడల కోర్సు పంపించబడును.

మా చిరునామా పి.టి. స్కూలు, తూరంగి, కాకినాడ-533016, తూ.గో.జిల్లా

సెల్ : 9849031095

# దేవుడు కోరుకొను బలమైన కుటుంబములు

**మూలవాక్యము:**

దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీగాను పురుషునిగాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను (ఆది. 1:27,28).

**ముఖ్యఉద్దేశ్యము:**

కుటుంబమనునది (ఆత్మసంబంధమైన) పరలోక సంబంధమైన వ్యవస్థ. ఇది దేవునిచే భూమిపై స్థాపించబడి, పవిత్రము, పరిశుద్ధమైనదిగా చూచుట.

**ఉపోద్ఘాతము:-**

1) దేవుడు కుటుంబ వ్యవస్థను భూమిపై వివాహముల ద్వారా ప్రవేశపెట్టెను (ఆది. 2:21-25).

2) వివాహ వ్యవస్థను ఘనపరచెను (హెబ్రీ 13:4). ఈ వివాహ వ్యవస్థ నుండి వ్యభిచారులను, వేశ్యాసంగులను వేరుచేసి వివాహమును పరిశుద్ధపరచెను. వ్యభిచారులనగా పురుషుడు పెళ్ళి చేసుకొని వేరొక పెండ్లియైన స్త్రీతో లైంగికచర్యకుపాలుపడుట, అలాగుననే పెండ్లియైన స్త్రీ పెండ్లియైన పురుషునితో లైంగికచర్యలో పాలుపంచుకొనువారిని Adulters అందురు. వేశ్యాంగులు అనగా (Fornicators) పెండ్లియైనవారు, పెండ్లికానివారితో లైంగికచర్యకు పాలుపడుటగాని, పెండ్లికాని యిరువురు లైంగికచర్యలో పాలుపడినవారు.

4) కాబట్టి యెహోవా పేరట పెండ్లి చేసుకొనువారులో వ్యభిచారులు, వేశ్యాంగులును ఆయన జీవమునకు బదులు ఉగ్రతను పంచుకొందురు. ఒక గొప్ప సంగతి ఏమనగా వివాహము పవిత్రముగా వున్న యెడల వారి కుటుంబము పవిత్రముగా నుండును.

5) క్రీస్తు సంఘము పవిత్రముగా నుండును ఆ పురుషుడు తన పవిత్రమైన చేతులు ఎత్తి తన దేవునికి ప్రార్థించగలడు (1 తిమో. 2:8).

**చర్చనీయాంశము:**

I. దేవునిచే పరమందు రూపింపబడిన వివాహము. ఆది. 1:27,28

ఎ) నియమములు

1) పురుషుడు దేవుని పోలికగా, మహిమగా నున్నాడు.

2) స్త్రీ పురుషుని మహిమయై వున్నది.

3) స్త్రీ పురుషుని నుండి కలిగినది.

4) దేవుని పోలికగా సృష్టించబడిరి. ఎఫె. 4:24

5) బాప్తిస్మములో నూతనపర్చబడిరి. కొల. 3:10

బి) వివాహమందు విశ్వాస ఘాతకులు కాకూడదు. మలాకీ 2:15

సి) దేవుడు స్త్రీ పురుషులుగా నిర్మించి వారుకి ఒక్క శరీరముగా వివాహము వలన చేయబడిరి. మత్త. 19:4-6, మార్కు 10:6-9

డి) వీరి సంతాన అభివృద్ధిలో దేవుని కుమారులను ఆశించి గర్భఫలము ఆయన అనుగ్రహించెను. కీ. 127:3

II. మొట్టమొదటిగా దైవకుటుంబమును నోవహుతో ప్రారంభమాయెను. ఆది. 9:1-7

ఎ) ఎనోష ప్రార్థనతో ప్రారంభమైన దేవుని సంతతి. ఆది. 4:26

బి) దేవుని నిబంధనను కలిగిన కుటుంబము. లేవీ. 26:9

సి) యెహోవాయందు భయభక్తులు గలవాడు. కీ. 18:34

1) భార్య ఫలించు ద్రాక్షవల్లి

2) నీ పిల్లలు ఒలీవమొక్కవలె నుందురు

III. వివాహము

ఎ) దేవునిచే జతపర్చబడి ఏకశరీరమైనప్పుడు. మత్త. 19:6

1) బాధ ఒక్కటిగా - ఓదార్పు ఒక్కటిగా నుండును

2) ప్రేమ ఒక్కటియైనప్పుడు సమానత్వము ఏర్పడును

3) ఆకలి ఒక్కటి (కొందరు భార్య తిన్నదో లేదో పట్టించుకొనరు వాడి కడుపు నింపుకొనును)

బి) ఏ ఒక్కరు వ్యభిచరించినను మొత్తం ఒక్కటిగా ఉన్న శరీరము అపవిత్రపర్చబడును. అట్లు ఆ యిరువురు వ్యభిచారులగుదురు.

1) పవిత్రులుగాక వారి పిల్లలు అపవిత్రులగుదురు.

2) సంఘమునకు అపవిత్రత అంటుకొనును తద్వారా దేవుడు వారిని అపవిత్రపరచును. యెహె. 28:16

సి) దీర్ఘాయుష్మంతుడు కావలెనన్నా. నిర్గ. 20:12

1) నీ పిల్లలు నిన్ను ప్రేమించి, గౌరవించి, లోబడునట్లుగా

2) మీరిరువురును మీ మీ తల్లిదండ్రులకు చేయబద్ధులై యున్నారు.

డి) భర్తలు యాజమాన్యములో (Headship). 1 కొరి. 11:3-7

1) క్రీస్తు సంఘమను స్త్రీకి శిరస్సునై యున్నాడు.

2) అధికార ధిక్కరణ జరిగినప్పుడు దేవునిలో దూరమగుదురు.

3) సంఘము క్రీస్తుకు లోబడునట్లు గృహములో స్త్రీ తన స్వభర్తకు లోబడవలెను. ఎఫె. 5:27

4) కుటుంబములో పాపమునకు ప్రవేశము ఇచ్చినప్పుడు ఆ సంసారము సాతానుదగును. 2 కొరి. 6:14-18

5) వివాహము ప్రేమ విధేయతల మధ్య దేవునిలో సాగించుట అవసరము.

**ముగింపు:**

1) క్రైస్తవ కుటుంబములు దేవునిచే పాలించబడవలెను.

2) నీతి యధార్థతలకు మార్గదర్శకము కావలెను.

3) కుటుంబమనునది ఎల్లప్పుడు దేవుని సహవాసములో వుండాలి.

4) క్రైస్తవ కుటుంబము ఆదివారం ఆరాధనను తృణీకరించుటవలన సంతోషము, ఆనందములు కోల్పోవుదురు దేవుడు వారిని తృణీకరించును

5) ఇందు విషయమై అజ్ఞానులు కాకుండుటకు నీకు దేవుని వాక్యము సహాయము చేయును. మారుమనస్సుకు అవకాశమున్నప్పుడే దానిని పొంది దేవుని ముందు నిరపరాధులుగా వుండాలి.

6) మనము దేవునికి ఒక మంచి కుటుంబమును ఇవ్వగలమా?

* * *

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

# 2022 ఆగష్టు 15

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్ (పురుషులకు మాత్రమే)**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన **అడ్మిషన్స్ 2022 ఆగష్టు 22**

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.500

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

ఉచిత రచిత

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

ఫోన్: 0884-2342125, సెల్: 9849031095

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.com

## సహో. తిరుగుళ్ళ మరియు వారి బృందముయొక్క సువార్త యాత్ర

మేము గత 09.05.2022 సాయంత్రము పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండల పరిధిలోగల కొండలతట్టు ఎత్తైన ప్రదేశమందలి "గుమడాంగి" అను బహు చిన్న గ్రామం చేరుకొని అచటి స్థానిక సేవకులు సహో॥ ఆ.నాగార్జున అను యౌవ్వన బోధకుడు నడుపు సంఘంయొక్క సభ్యులను దర్శించితిమి. ప్రేమతో ఏర్పాటుచేసిన వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన తరువాత మర్నాటి (10.5.22 బుధవారం) ఉదయమే సువార్త పరిచర్య కూటములను జాతాపు/ఒడియా & తెలుగు భక్తిపాటలతో ప్రారంభించి ప్రేమవిందు, బాప్తిస్మ కార్యక్రమాల అనంతరం తిరుగు ప్రయాణమైతిమి. అచటి సంఘ స్థాపన, పరిసర సువార్త పరిచర్యలకు మూలకారకులైన సహో॥ ఎన్.రామరాజు (బొబ్బిలి మండలం పారాధి సంఘము) మాతో నుండిరి. వాక్యోపదేశము ఎప్పటికప్పుడు (తక్షణమే) తెలుగు నుండి జాతాపు స్పీచ్‌కు తర్జుమా చేసి సహో॥ నాగార్జున వినువారి వాక్యగ్రహింపునకు తోడ్పడిరి. 40 కి.మీ. కొండలోయలలో నేర్పరియైన ఆటోవాలా ఇరువైపుల ప్రభుసేవార్థమై తెగించి పనిచేసినాడు. ఈ ప్రయాణము క్రొత్తవార్కి చాలా క్లిష్టతరమైనది. అది ఒడిసా రాష్ట్ర సరిహద్దు ప్రాంతము.

ఇట్లు
ఎస్.ఆర్.తిరుగుళ్ళ, క్రీస్తు సంఘము
చీపురుపల్లి, విజయనగరం జిల్లా 535128, సెల్: 9703347487

# బైబిలు నందు ఆసక్తి కలిగిన వారందరికి గొప్ప సువర్ణావకాశం

ప్రీచర్స్ ట్రైనింగ్ స్కూల్, కాకినాడ వారి ద్వారా
2022 ఆగస్టు నుండి నూతనముగా ప్రారంభించబోయే

# దూర విద్యాభ్యాసము ద్వారా బైబిలు తర్ఫీదు

## DISTANCE EDUCATION IN BIBLE

**Education for Eternity** (నిత్యత్వము కొరకైన బైబిలు విద్య)

భారతదేశ, క్రీస్తుసంఘ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిలు తర్ఫీదును అందించి, సక్రమముగా పూర్తిచేసినవారికి B.Th డిగ్రీ అందించుచున్న ఏకైక బైబిలు కళాశాల

## కోర్సు వివరములు

- కోర్సు వ్యవధి : 2 సంవత్సరాలు  మీడియం : తెలుగు మాధ్యమంలో మాత్రమే.
- ప్రతి సెమిస్టర్‌కు అవసరమైన టెక్స్ట్ బుక్స్ అన్నియు మా యొద్దనే వెలకు లభించును.
- బుక్స్‌ను మీ ఇంటి యొద్దనే వుండి చదువుచు, ప్రతి పాఠము వెనుక ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయవలెను. సబ్జెక్ట్ వారిగా ఇచ్చిన Thesis (థీసీస్) వ్రాయవలెను.
- సెమిస్టర్ మధ్య కాలంలో మీరు చదువుచున్న సబ్జెక్టులపై ఏవైనా ప్రశ్నలు వున్నట్లయితే వాట్సప్ ద్వారా సదరు ఉపాధ్యాయులతో మీ ప్రశ్నలకు జవాబులు పొందవచ్చును.
- సెమిస్టర్ చివరి సమయంలో నిర్ణయించబడిన పరీక్ష ఫీజును చెల్లించి, ఒకవారం మొత్తం స్కూలు నొద్దనే వుండి మీకు కేటాయించిన పరీక్షలు వ్రాసి, మంచి గ్రేడును పొందవలెను.
  ఈ సమయము ముందుగా మీకు తెలుపబడును.
- పరీక్షలు వ్రాసి, ఉత్తీర్ణత పొందినవారు మాత్రమే తదుపరి సెమిస్టర్‌కు ప్రమోట్ చేయబడుదురు.

భారతదేశంలోనే కాక, ప్రపంచ నలుమూలల వున్న తెలుగువారందరూ ఈ కోర్సు చేయుటకు అర్హులు
(వీరికి ఆన్‌లైన్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడును)

ఇతర వివరముల కొరకు సంప్రదించండి

**డైరెక్టర్**
డిస్టెన్స్ ఎడ్యుకేషన్, పి.టి.స్కూల్,
రమేంద్రనగర్, తూరంగి, కాకినాడ-16
ఫోన్: 0884-2342125, సెల్: 9849031095
ఈమెయిల్: kedarisetti_2000@yahoo.com

ప్రార్థించండి సిద్ధపడండి

# ALL DAY SINGING

## తేది : 2022 డిశంబరు 23

## సమయం : ఉ॥ 9 - మ॥ 3

క్రీస్తు సంఘములోని వారందరు అర్హులు

మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయబడును

స్థలము: గార్డ్నెర్-హైక్ ఎవాంజిలిజమ్ సెంటర్ (ఏసి)
పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

ఆహ్వానించువారు : డా॥కె.జి.కుమార్, 9849031095